


రావులపెంటలోని కోట బురుజు

రజాకార్లను తరిమిన రావులపెంట

- చల్లా సీతారాంరెడ్డి నాయకత్వంలో ఎగిసిన సాయుధ పోరాటం



మిర్యాలగూడ: మిర్యాలగూడ పరిధిలోని తోపుచర్ల ఫిర్కాలోని రావులపెంట గ్రామం కేంద్రంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఉవ్వెత్తున్న ఎగిసింది. ఆనాడు నిజాం నవాబు తోపుచర్ల ఫిర్కాలోని గ్రామాల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతుండగా జనం తిరగబడ్డారు. రావులపెంటలోని భూస్వామ్య కుటుంబంలో పుట్టిన చల్లా సీతారాంరెడ్డి నాయకత్వంలో నిజాం నవాబు స్థావరాలపై దాడులు చేశారు. ఎందరో సాయుధ పోరాట యోధులకు ఆశ్రమిస్తున్న రావులపెంట గ్రామంలో నిజాం సైన్యాలు చొరబడి దాడులు చేసేవారు. వారికి వ్యతిరేకంగా చల్లా సీతారాంరెడ్డి, నారబోయిన నర్సయ్య, గట్టికొప్పుల రాంరెడ్డి కలిసి మొదటిసారిగా రావులపెంటలో సభ నిర్వహించారు. అనంతరం ధరణికోట సుబ్బయ్య, గుంటి వెంకటనర్సయ్య, అవిరెండ్ల ఎల్లయ్య, జిన్నె పెద్ద సత్తిరెడ్డి, చిన్న సత్తిరెడ్డి, రామనర్సయ్య, దొంతిరెడ్డి వెంకట్రాంరెడ్డి, దొంతిరెడ్డి చెన్నారెడ్డి, పోలగోని గోపయ్య, అవిరెండ్ల రామచంద్రయ్యలతో కలిసి ఉద్యమానికి రూపకల్పన చేశారు. నిజాం వ్యతిరేక పోరాటం నిర్వహిస్తున్న చల్లా సీతారాంరెడ్డిని పట్టుకోవడానికి నిజాం పోలీసులు ఒక రోజు మాటువేశారు. కానీ ఆ గ్రామ ప్రజలంతా కలిసి వారి స్థావరంపై దాడి చేయడంతో నిజాం పోలీసులు అక్కడి నుంచి పారిపోయారు. నిజాం సైన్యాన్ని తరిమికొట్టిన చరిత్రగా రావులపెంట గ్రామం నిలిచిపోయింది. నేటికీ ఆ ఆనవాళ్లు చెక్కు చెదరకుండా పోరాటానికి చిహ్నంగా చరిత్రకు



నెలువెత్తు సాక్ష్యంగా గ్రామంలోని బురుజు నిలిచింది. నిజాం నవాబు భారత సైన్యానికి లొంగి పోయాక గ్రామంలో చల్లా సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

మారిన గ్రామ రూపురేఖలు

నిజాం ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరుసాగించిన రావులపెంట గ్రామం రూపురేఖలు నేడు పూర్తిగా మారిపోయాయి. నిజాం ప్రభువు పాలన కాలంలో నిరాదరణకు గురైన గ్రామం నేడు అభివృద్ధి బాటలో పయనిస్తోంది. రావులపెంట గ్రామం గతంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో ఉండేది. దీంతో అప్పటి నకిరేకల్ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి తరువాత నోముల నరసింహయ్య రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీ, వీధిదీపాలు, మంచినీరు, బస్సు సౌకర్యాలు కల్పించారు. ప్రధానంగా రైతులకు కావాల్సిన వ్యవసాయ మోటార్లు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు అందించి గ్రామాభివృద్ధికి నాంది పలికారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించారు. రావులపెంటకు గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఒక ఎంపీటీసీ స్థానం కూడా ఉంది. నాటి కంటే నేడు నిధులు పెరగడంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.

క్లుప్తంగా

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


కృష్ణాకాంత్‌నాయక్‌ను సన్మానిస్తున్న గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కుర్ర కృష్ణాకాంత్ నాయక్ దంపతులను సోమవారం పట్టణంలోని విద్యానగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ రవినాయక్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు జవహర్‌లాల్, ప్రధాన కార్యదర్శి గుజ్జరి వెంకన్న, బాణావత్ సైదులునాయక్, ధీరావత్ శ్రీనునాయక్, సక్రునాయక్, భీమ్లానాయక్, గంటా శ్రవణ్‌కుమార్ రెడ్డి, సక్రాంనాయక్‌లతో పాటు పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

బేస్‌బాల్ బాలికల జిల్లా జట్టుకు ద్వితీయ స్థానం


ద్వితీయ స్థానం సాధించిన బాలికల జట్టు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ స్టేట్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్‌బాల్ చాంపియన్ షిప్ –2024లో నల్లగొండ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈనెల 14,15,16 తేదీల్లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన ఈ చాంపియన్ షిప్‌లో నల్లగొండ బాలికల జట్టు ఉత్తమ ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి అందుకుంది. జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పాశం నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిత్రమల్లేశ్, బాలికల కోచ్ ఎం. మౌనిక, టీం మేనేజర్ సరితలు మాట్లాడుతూ ఈ టోర్నమెంటులో 20 వరకు బాలికల జట్లు పాల్గొన్నాయి. నల్లగొండ జిల్లా ద్వితీయ స్థానం సాధించిందని తెలిపారు. ఈ బాలికల జట్టును బేస్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్వేత, ట్రెజరర్ చిన్ని కృష్ణలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలుర జట్టు కోచ్ రవి, టెక్నికల్ ఆఫీషియల్ శంకర్ ఉన్నారు.

బొజ్జ గణపయ్య.. వెళ్లి రావయ్య


హాలియా : అలీనగర్ వద్ద ఎడమ కాల్వలో గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం


మిర్యాలగూడ : గణేశ్‌మార్కెట్ వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


దేవరకొండ : గణేశ్ శోభాయాత్ర ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, పాల్గొన్న భక్తులు


హాలియా : అలీనగర్ వద్ద నిమజ్జన కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్రపవార్


త్రిపురారం : చితామణి గణపతి ఆలయం ఆధ్వర్యంలో శోభాయాత్ర


దేవరకొండ : గణేశ్ శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న మహిళలు


నాగార్జునసాగర్ : జలాశయంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న భక్తులు


చింతపల్లి లో.. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


తిరుమలగిరి(సాగర్) : బోయగూడెంలో నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న యువకులు


మిర్యాలగూడ : వేములపల్లి ఎడమకాల్వలో నిమజ్జనం చేస్తున్న భక్తులు


కొండమల్లేపల్లి : శోభాయాత్రలో కోలాటమడుతున్న మహిళలు


హాలియా : అలీనగర్ వద్ద ఎడమ కాల్వలో నిమజ్జనం చేస్తున్న సిబ్బంది


మిర్యాలగూడ : సాయినగర్‌లో..

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా


పెద్దవూరలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర : సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో అధిక నిధులు తెచ్చి నాగార్జున సాగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 16మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 2023 డిసెంబర్ 9వ తేదీ తర్వాత వివాహాలు చేసుకున్న ఆడబిడ్డలకు ప్రభుత్వం త్వరలోనే రూ.లక్షతో పాటు తులం బంగారం అందిస్తుందని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి తిరుమలగిరి మండలంలో జానారెడ్డి ఆశీస్సులతో 20వేల ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చే భగీరథ ప్రయత్నం ప్రారంభించామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో సోలార్ ప్రాజెక్టు పైలట్ ప్రాజెక్టు కింద సాగర్ నియోజకవర్గం ఎంపికైందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, తహసీల్దార్ ఎస్. సరోజ, ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లక్ష్మయ్య, సువర్ణ, సతీష్, మురళీ, వెంకన్న, మునిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, అంజిరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ


సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిని సన్మానిస్తున్న మాజీ జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పెద్దరపు లచ్చయ్య, బొంగరాల కనకమ్మ, ముగల లక్ష్మమ్మలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట చరిత్రను రైతులు లిఖించుకున్నారని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు నిలువెత్తు నిదర్శమన్నారు. అలాంటి గొప్ప పోరాట చరిత్రను బీజేపీ హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరించి వక్రీకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, జగదీశ్చంద్ర, వెంకటేశ్వర్లు, రవినాయక్, కృష్ణయ్య, శ్రీనివాస్, గోపి, లింగయ్య పాల్గొన్నారు.

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

డిండి : దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తలి పండుగ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, శ్రీనువాసులు, నాగేశ్వరరావు, గడ్డమీది సాయికుమార్, వెంకటేష్, మల్లేష్, కొండలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా : అనుముల మండలం పులిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని కేకే కాల్వకు చెందిన గోగు వెంకటయ్య తల్లి గోగు లింగమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వరు, మాజీ సర్పంచ్ మాలే వెంకట్‌రెడ్డి, నాయకులు బూరుగు వెంకటేశ్వర్లు, కృపాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గణనాథుడికి ఎమ్మెల్యేల పూజలు


మిర్యాలగూడ : రెడ్డికాలనీ మట్టి గణపతికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


కొండమల్లేపల్లి : పూజల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

మిర్యాలగూడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని రెడ్డికాలనీలోగల కోదండ రామాలయంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతి విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదండ రామాలయంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోని పూజించడం అభినందనీయమన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నరసింహారావు, రవీందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీధర్ సురేష్, పండిత్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డిద్ద పాల్గొన్నారు.

వినాయక మండపం వద్ద కుంకుమార్చన

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని సాయినగర్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద మహిళలు స్వామివారికి కుంకుమ పూజ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధం లీలా, రాణి, సోమా ధనలక్ష్మీ, స్వప్న, సునీత, కల్యాణి, ప్రమీల, గుంటూరు పద్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సీతారామ చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం మండలంలో శివజ్యోతినగర్ కాలనీ, వాసవీ మాత కన్యకాపరమేశ్వరి ఆలయం, తిరుమలనగర్ కాలనీలోని గణనాథుల మండపాల వద్ద ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, సిరాజ్‌ఖాన్, దూదిపాల వేణుధర్‌రెడ్డి, పస్నూరి యుగంధర్‌రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, జగన్‌నాయక్, లాలునాయక్, రాణిరాజునాయక్, నీఆ లక్ష్మయ్య, స్వామి నందీశ్వర్, చందా ధనుంజయ, కాంశెట్టి శ్రీనివాస్, కందుల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పూజలు

హాలియా : పట్టణంలోని పలు వీధుల్లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం పలు వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో ఆరుషి కాలనీలో వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

భక్తులకు అన్నదానం

వేములపల్లి : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఆమనగల్లు గ్రామం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం విశ్రాంత తహసీల్దార్ దైద నాగయ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

హామీలు నెరవేరుస్తాం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఎన్నికల సందర్భంగా తమ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్ ముని నాయక్ అన్నారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా అభయాస్తం ద్వారా అందించే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ పత్రాలను సోమవారం ఆయన మండలంలోని నాయకునితండాలో అర్హులైన లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. దారిద్రరేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించి, కాలుష్య రహిత వంట మాధ్యమాన్ని అందించేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిక్షాలు, నాగేందర్, దేవుజ, సక్రు, బాను, తులస్య, రంగ, తులసి, కమిలి, శైలజ, మంగ, బుజ్జి, సేలి, విజయ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి


మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : సాయుధ రైతాంగ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా మండలంలోని చింతకుంట్ల, చెన్నంనేనిపల్లి గ్రామాల్లో అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహా, నాయకులు ఆర్.అంజయ్యనాయక్, జి.వెంకటేశ్వర్‌రెడ్డి, కనకాచారి, సుదర్శన్‌రెడ్డి, వెంకటయ్య, శైలేష్ పాల్గొన్నారు.